

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా.6:25 (శనివారం)
సెహరీ
ఉ.4:47 (ఆదివారం)

## నందిగామకి త్వరలో ఆయుష్ పరిశోధన ఆసుపత్రి

ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ బదులు 2




18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 29 మార్చి 2025
పేజీలు 8

## 30న జరిగే ఉగాది ఉత్సవాలలో..
# భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలి



- ముఖ్య అతిథిగా విచ్చేయనున్న సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**గన్నవరం (ఉంగుటూరు), మార్చి 28, మేజర్ న్యూస్ :** ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణ భారత్ ట్రస్ట్‌కు విచ్చేయుచున్న సందర్భంగా భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదే శించారు. కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ఈనెల 30వ తేదీన జరిగే ఉగాది ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి మిగతా 2లో...

## దుర్గమ్మ ఆలయంలో..
# రాజకీయ దుర్గంధం



- ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమించలేకపోయిన కూటమి ప్రభుత్వం
- అమ్మవారి ఆలయానికి వెంటనే ఐఏఎస్ హోదా కలిగిన రెగ్యులర్ ఈవోను నియామకం చేయాలి
- పాలక మండళ్ల నియామకంలో నేరచరిత్ర ఉన్నవారికి నియామకం చేయవద్దు
- కాశీనాయన సత్రం కూల్చివేతలపై పవన్ కళ్యాణ్ స్పందించాలి

**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో ప్రస్తుత ఇన్చార్జి ఈవో రామచంద్ర మోహన్ 2






(మొదటిపేజీ తరువాయి)

## దుర్గమ్మ ఆలయంలో రాజకీయ దుర్గంధం



ఎండోమెంట్ కమిషనర్‌గా, అడిష నల్ కమిషనర్‌గా మూడు పదవీ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు అందు వలన అమ్మవారి ఆలయ నిర్వహ ణకు సమయం కేటాయించలేకపోతు న్నందువలన వెంటనే అమ్మవారి ఆల యానికి రెగ్యులర్ ఈవోగా ఐఎఎస్ హోదా కలిగిన అధికారిని నియా మకం చేయాలని వైఎస్ఆర్సిపి నేత పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. పాత బస్తీ లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేవాలయ పాలకమండల నియా మకంలో కూటమి ప్రభుత్వం నేర చరిత్ర లేనటువంటి వారిని మాత్రమే నియమకం చేయాలని, రౌడీ షీటర్లను, మాజీ రౌడీ షీటర్లను, భూకబ్జా దారులను పాలకమండలకు నియామకం చేయవద్దని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమ్మవారి ఆలయంలో కాంట్రాక్టు నిర్వహిస్తున్న అన్యమతస్తులు వెంటనే తొలగించాలని ప్రభుత్వంకు కావాలంటే ఆధారాలతో సహా అమ్మవారి ఆలయంలో ఏ ఏ కాంట్రాక్టులు ఎవరెవరు చేస్తున్నారు ఎవరు అన్యమతస్తులు సమాచారం అందిస్తామన్నారు. అమ్మవారి ఆలయంలో రెగ్యులర్ ఈవో లేనందువలన పర్యవేక్షణ కొరవడిందన్నారు. ఉద్యోగస్తులు కొంతమంది ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని, కొంతమంది అధికారులు పవిత్ర ప్రదేశం అని కూడా మర్చిపోయి బూతు భాషను విపరీతంగా వాడు తున్నారని, ఆలయంలో రాజకీయ దుర్గంధం విపరీతంగా పెరిగిపోయిం దన్నారు. అమ్మవారి ఆలయ పవిత్రతను కాపాడేందుకు ఖచ్చితంగా ప్రక్షాళన చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ని కోరారు. ముఖ్యంగా లడ్డూ తయా రీ నాణ్యతలో దిట్టం సరిగ్గా అమలు చేయడం లేదని, నాసిరకం సరుగులు వినియోగిస్తుండడంతో ఏడాదికి కనీసం 60 -70 లక్షల రూపాయల కమిషన్లు కొట్టేస్తున్నారని, ఈ అంశాలపై ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు గాని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారించడం లేదో అమ్మవారి భక్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా కాశీనాయన సత్రం కూల్చివేత పై పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదని ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ భక్తులకు అనేక సేవా కార్యక్రమాలు అన్న ప్రసాద వితరణ జరుగుతున్నాయని పవన్ కళ్యాణ్ ఆదేశాలతోనే కాశీనాయన సత్రం కూల్చివేశారని ఆరోపించారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ కాశీనాయన సత్రం కూల్చివేత పై స్పందించాలన్నారు. ఈ అంశంపై జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వానికి కాశీనాయన సత్రం అటవీశాఖ స్థలంలో ఉందని అందుకు మినహాయింపు ఇవ్వాలని లిఖితపూర్వకంగా కోరారన్నారు. విలేకరుల సమావేశంలో అడ్డూరి తమ్మారావ్ పాల్గొన్నారు.

### అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** అనాధ మృతదేహానికి అన్నీ తామై అంత్యక్రియ లు చేసి మానవత్వాన్ని చాటిన మాచర్ల రామ్మకృష్ణ(ఆర్కే) వారియర్స్ సభ్యులు. శుక్రవారం స్థానిక ముబారక్ సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా అనాథగా జీవిస్తున్న వృద్ధురాలు అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు ఆర్కే వారియర్స్కి తెలియజేయగా పట్టణ పోలీసులకు సమాచారం అందజేసి ఆ తల్లికి బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కే) అన్నీ తామై అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే మాట్లా డుతూ కుల మతాల కన్నా మానవత్వం మిన్న అనే సందేశంతో గుడివాడ పట్టణంలో నా అనే వాళ్లు లేనివారికి, అనాధ మృతదేహాలకు అన్నీ తామే అంత్యక్రియలు చేస్తున్నామన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తారని కానీ ఆ తల్లి చనిపోవడంతో అక్కడ ఉన్న ముస్లిం సోదరీమణులందరూ ఆ తల్లికి ఆసరాగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గాదె చరణ్, లంకా రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**పెడన,మేజర్ న్యూస్ :** మండలం పెనుమల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ ను డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ సహకారంతో ఆ పాఠశాలకు అందించడం జరిగిందని, ఈ ఫర్నిచర్ ను తన చేతుల మీదుగా పాఠశాలకు ఆ కంపెనీ వాళ్లు ఇవ్వటం ఎంతో సంతోషముగా ఉందని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పాఠశాలకు అందించిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి బాగా చదువుకోవాలని, మన జీవితాల్లో వెలుగులు నిండాలి అంటే ఒక విద్యతోనే సాధ్యమని తెలిపారు. ఇప్పుడు మొత్తం డిజిటల్ గా మారిపోయిందని, రాబోయే కాలం మొత్తం డిజిటల్ యుగంగా మారిపోతుందన్న తెలియజేసారు. ఇటువంటి కంపెనీలు ఎన్నో ఇలా సహాయ సహకారాలు విద్యార్థులకు అందించటం గొప్ప విషయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, అభిమానులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామకి త్వరలో ఆయుష్ పరిశోధన ఆసుపత్రి




నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్ : నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటుకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపిస్తే తక్షణం ఆమోదం తెలుపుతామని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ప్రతాపరావు గణపత్రావ్ జాదవ్ లోక్ సభలో శు క్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు.. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరినట్లు నందిగామలో ఏర్పాటు చేయబోయే ఆయుష్ రీసెర్చ్ హాస్పటల్ లో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి విభాగాలకు చెందిన డాక్టర్లు, మందులను కూడా అందుబాటులో వుంచటం జరుగుతుందన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నేషనల్ ఆయుష్ మిషన్ కింద నందిగామలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి విభాగాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ను స్థాపించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 3000కి పైగా ఆయుష్ ఆసుపత్రులు స్థాపించబడ్డాయని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018లోనే నందిగామలో 25 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ పరిశోధనా ఆసుపత్రి కోసం ఆయుష్ శాఖకు భూమిని కేటాయించిందని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన ఒక సర్వే లో స్థానిక ప్రజలు 60–65% శాతంమంది ఆయుష్ చికిత్సలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖకు నందిగామలో 25 నుంచి 50 పడకల ఇంటిగ్రేటెడ్ ఆయుష్ రీసెర్చ్ హాస్పిటల్ ఏర్పాటు కి సంబంధించి ప్రతిపాదనలు వీలైనంత త్వరగా పంపించేందుకు కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దీని నిర్మాణం కోసం కృషి చేస్తున్న ప్రముఖ హోమియో వైద్యులు కాపాను ప్రసాద్,మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, కెవిఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు వచ్చా గుప్తాలు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ధన్యవాదములు తెలిపారు.

# 30న జరిగే ఉగాది ఉత్సవాలలో భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



ముప్పవరపు వెంకయ్య నాయుడుతో కలిసి పాల్గొంటున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి ముందస్తు భద్రత ఏర్పాట్లను (ఏ ఎస్ ఎల్) పరిశీలించారు. తొలుత వారు స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం, అనంతరం విజ్ఞాన వికాస కేంద్రంలో గ్రాఫిక్ డిజైన్ మల్టీమీడియా ల్యాబ్ ను, తదుపరి డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఫార్మా మ్యా నుఫ్యాక్చరింగ్ స్కిల్ సెంటర్లో భవనం ప్రాంగణంలో ఉన్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహం, అనంతరం అక్కడి ప్లంబింగ్ శానిటరీ ల్యాబ్, సోలార్ ఎనర్జీ ట్రైనింగ్ సెంటర్, రెండవ అంతస్తులోని ఫార్మాస్యూటికల్ స్కిల్ సెంటర్లను పరిశీలించారు. తదనంతరం ప్రజా మందిరం– ఆడిటోరియంలో వేదిక, సీటింగ్, మైకు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. తదుపరి జిల్లా కలెక్టర్ ప్రజా మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం అంతా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పద్ధతి ప్రకారం పక్కాగా చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రతి ప్రాంతంలో ఒక అధికారిని బాధ్యులుగా నియమించాలన్నారు. కార్యక్రమానికి ఎలాటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ యాజమాన్యంతో సమన్వయం చేసుకొని అంతర్జాలం అనుసంధానం చేసుకోవాలని కనెక్షన్ వేగవంతంగా ఉందా లేదా పరీక్షించాలన్నారు. ప్రత్యక్ష ప్రసారం, మైక్ సిస్టం ఏర్పాటు సజావుగా ఉండేలా చూడాలన్నారు ప్రజా మందిరంలో వేదిక పైన, క్రింది భాగాన సీటింగ్ ఏర్పాట్లు చాలా జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖులు, అధికారులకు వాహనాల పార్కింగ్ ఏర్పాటు సజావుగా చేయాలన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అదే రోజు సాయం త్రం ముఖ్యమంత్రి బయలుదేరి జాతీయ రహదారిలో విజయవాడకు వెళతా రని, దారిలో అన్ని విద్యుత్ దీపాలు వెలిగేలాగా చర్యలు తీసుకోవాల న్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఒక అంబులెన్సు ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ, సంయుక్త కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఎస్ హెచ్ జి అదనపు ఎస్పి శ్రీనివాసు, డీఎస్పీ చంద్రశేఖర్, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి యేసు రత్నం, ఏపీఎంఐపై పీడీ విజయలక్ష్మి, ఎస్ బి సి ఐ వి శ్రీనివాసరావు, స్వర్ణ భారత్ ట్రస్ట్ ఇన్చార్జి పరదేశి, ఎంపీడీవో జోగేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదాం



**జగ్గయ్యపేట మార్చి 28 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. శుక్రవారం ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు తో కలిసి పట్టణంలోని ధనం బోర్డు,ఉర చెరువు, ముక్త్యాల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట ముక్త్యాల, ఊర చెరువు ప్రాంతాల్లో బోటింగ్ ఏర్పాటు చేయడము, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో(2014- 19) ముక్త్యాలలో టూరిజం యాత్రికుల కొరకు గెస్ట్ హౌస్ ఒకటి నిర్మాణం చేయడం జరిగిందని దానిని మరల ఈ ప్రభుత్వంలో వాడుకలోకి తీసుకొచ్చే విధంగా చేయడం, బోటింగ్ ఏర్పాటు చేసే విధంగా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెనుమత్స వర్మ, ఉమ్మర్,రవి, నాగేశ్వరరావు, డివిజనల్ మేనేజర్ పి కృష్ణ కుమార్, ఆర్డి ప్రసన్నలక్ష్మి, డిటిఓ శిల్ప, ఆర్ శ్రీధర్,మణి తదితరులు పాల్గొన్నారు.



## కెయూలో ఉగాది వేడుకలలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మానవుడి జీవితానికి అన్ని వేళలా ఆయువు పోస్తున్న ప్రకృతి ప్రసాదిస్తున్న షడ్రుచుల సమ్మేళనం ఉగాది అని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వ రరావు అన్నారు. రసాయన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ విశ్వావసునామ ఉగాది వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో మంచి, చెడు, భాధ, సంతోషం ఎలా వుంటాయో షడ్రుచుల ఉగాది పచ్చడి లో అన్ని రుచులు ఉంటాయన్నారు. ఈ సందర్భముగా విద్యార్థుల కోరిక మేరకు ఆయన స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేసి తినిపించడం విశేషం. మామిడి తోరణాలు, పుల మాలలు, పుల కుండీల అలంకరణలతో ఉగాది శోభ ఉట్టి పడేలా ఆకర్షణీయంగా వేదిక ప్రాంగణం ను తీర్చిదిద్దారు.విభాగ అధిపతి డా. పి సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. వీరబ్రహ్మచారి, డా. అనిల్, డా. పుష్పలత, డా. రవి, డా.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు అందజేసిన ఆర్స్ స్టీల్




**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక మార్గదర్శక దశలో, ఆర్స్ స్టీల్ ఒడిశాలోని భువనేశ్వర్లో ఎపిక్ గ్రూప్ యొక్క స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ తయారీ సౌకర్యం నిర్మాణానికి భారతదేశం యొక్క మొట్టమొదటి గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు విజయవంతంగా అందించింది. ఇది భారతదేశ నిర్మాణ రంగంలో ఒక ప్రధాన మైలురాయిని పర్యావరణ అనుకూలమైన భవన నిర్మాణ పద్ధతులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్న నెట్-జీరో లక్ష్యాలపై దాని నిబద్ధతను సూచిస్తుందని ఆర్స్ స్టీల్ ప్రతినిధి అశ్వని కుమార్ భాటియా, ఎపిక్ ప్రతినిధి రంజన్ మహతని చెప్పారు. ఎపిక్ గ్రూప్ భారతదేశంలో హరిత ఉత్పాదక సదుపాయాన్ని ఏర్పరచుకోవడానికి 377 కోట్లలో పెట్టుబడి పెడుతోందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క అల్ట్రా తక్కువ ఉద్గార టీఎంటీ బార్ల వాడకం, ఇండస్ట్రియల్ తయారీకి డెకార్బోనైజింగ్ చేయడానికి అంకితమైన టెక్నాలజీ-నడిచే స్టార్టప్ సెంట్రా వరల్డ్ చేత మద్దతు ఇవ్వబడిందన్నారు. గ్రీన్ స్టీల్ ను నిర్వచించడంలో భారతదేశం యొక్క ప్రత్యేక నాయకత్వం ఈ ప్రాజెక్టులో హైలైట్ చేయబడిందన్నారు. జాతీయ ప్రమాణాల ప్రకారం, తక్కువ ఉద్గార తీవ్రత కలిగిన ఉక్కు 5 స్టార్ రేట్ గా ఆర్స్ స్టీల్ అర్హత సాధిస్తుందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క టీఎంటీ బార్‌లను జాతీయ సగటు కంటే నాలుగు రెట్లు పచ్చగా చేస్తుందని, వాటిని దేశంలో అత్యల్ప ఉద్గార ఉక్కు ఉత్పత్తిదారులలో ఉంచుతుందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క గ్రీన్ స్టీల్‌ను ఎంచుకోవడం ద్వారా, ఎపిక్ గ్రూప్ వారి భవనం యొక్క మూర్తీభవించిన కార్బన్ ఉద్గారాలను సుమారు 20 శాతం తగ్గించిందని తెలిపారు.

# రాత్రికి రాత్రి మినుములు గూడాములో పీడీఎస్ రేషన్ బియ్యం





**నాగాయలంక మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మనిగడ్డ నియోజకవర్గం నాగాలంక మండలంలో10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు నాగాయలంక మండలంలో చెలరేగిపోతున్న రేషన్ మాఫియా మినుములు ఉంచిన గోదాంలో రేషన్ బియ్యం ఉంచి 41 మూటలు మినుములు బస్తాలు ఎత్తుకెళ్లిపోయారని విలవిలలాడుతున్న రైతు భోగాది సోమ శేఖర్ (చిన్నారి) ఇది ఒక కొత్త రకమైన దొంగతనమని ప్రజలు వాపోతున్నారు. రాత్రికి రాత్రే తాళం పగలగొట్టి 1000 కేజీల రేషన్ బియ్యం దాన్లో ఉంచి 41 మూటలు మినుములు బస్తాలను ఎత్తుకెళ్లిపోయారని సోమశేఖర్ తెలియపరు స్తున్నారు. రేషన్ మాఫియాను అరికట్టడంలో విఫలమైన అధికార యంత్రాంగం ఇదే నెలలో మండలం పరిధిలో ఆరు చోట్ల పట్టుబడిన పిడిఎస్ రైస్ అధికార యంత్రాంగానికి సవాలు విసురుతున్న రేషన్ మాఫియా నాగాయలంక మండలం తలగడ దీవి రెవెన్యూ పరిధిలోని బరంకుల వంతెన వద్ద భోగాది సోమశేఖర్ (చిన్నారి )కి చెందిన రేకుల షెడ్డులో అక్రమ రేషన్ బియ్యం నిల్వవించారన్న సమాచారంతో రెవిన్యూ సిబ్బంది, పి డి ఎస్ డి టి ఖాసిం బాబు, పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించగా, అక్రమంగా నిల్వ ఉంచిన 20 బస్తాలు 1000 కేజీల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీన పరుచుకున్నారు. గోడౌన్ యజమాని అయిన నాగాయలంక మండల కాపు సంఘం అధ్యక్షుడు భోగాది సోమశేఖర్ పై 6ఏ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పీడీయస్ డీటీ ఖాసీం బాబు మీడియాకు వివరించారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**కంచికచర్ల మార్చి 28 మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కంచికచర్ల ఎస్సై రాజు శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు సాధించి, సమాజం పట్ల సేవా భావంతో మెలగాలని అభిలాషించారు. ఈ సందర్భంగా పోక్సో యాక్టు,పిల్లల భద్రత, బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఎస్సై క్షుణ్ణంగా తెలియజేశారు.



## ఎస్ఆర్‌జిఈసిలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో

# మెగా రక్త దాన శిబిరం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మచిలీపట్నం రెడ్ క్రాస్ సోసిటీ మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ బుర్రా కరుణ కుమార్ ప్రారంభించారు. రక్త దానం చేయడం మహోపకారమని, ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా స్పందించి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడానికి 500 విద్యార్థినీ విద్యార్థులు ముందుకు రాగా, రెడ్ క్రాస్ సొసైటీ వారు 350 మంది నుండి రక్తాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమములో ముందుగా కళాశాల అడ్వయిజర్ టు మేనేజ్ మెంట్ డాక్టర్ .పొట్లూరి రవీంద్ర బాబు రక్తదానం చేశారు. కళాశాల కంసల్టెంట్ డాక్టర్ ఉప్పలపాటి వేణుగోపాల రావు కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు పర్యవేక్షించారు. ఇంత పెద్ద క్యాంప్ ను నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపాల్, మేనేజ్మెంట్ వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం. ఆర్. సి. హెచ్. శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్ర బాబు, డైరెక్టర్ ( పి.జి.ఈ.ఆర్.డి) డా.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.వి.నవీన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్, సి.హెచ్. శ్రీనివాస రావు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు టి.రాజశేఖర్, జి.కిరణ్ బాబు, కె.వేంకటేశ్వర రావు, ఏ.సుబ్రహ్మణేశ్వర రావు,ఎన్.ప్రసాద్, జి.టి.ఎన్.వీరేంద్ర, రెడ్ క్రాస్ కృష్ణ జిల్లా సెక్రెటరీ భవిరి శంకర్ నాధ్, డా.డి.హేమంతయ్య, డా.శివ ప్రసాద్ రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

# గుడ్లు పాడవకుండా ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** గుడ్లు పాడవకుండా, కుళ్ళిపోకుండా ఎక్కువ రోజులు పాటు నిల్వ ఉండేందుకు ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఎగ్ సెలెంట్ ప్రాంతీయ హెడ్ విశాల్ నారాయణ స్వామి చెప్పారు. దేశవ్యాప్తంగా గుడ్డు రైతులు నిరంతర సవాలును ఎదుర్కొంటున్నారన్నారు. కుళ్ళిన గుడ్లు. చెడిపోవడం వల్ల వృధా అయిన జాబితా, కోల్పోయిన లాభాలు అసంతృప్తి చెందిన కొనుగోలుదారులకు దారితీస్తుందన్నారు. ఇటువంటి సమస్యలన్నిటినీ అధిగమించేందుకు ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు. ఒక సంచలనాత్మక, నూరు శాతం సహజ పరిష్కారంగా ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ నిలుస్తుంది అన్నారు. ఇది గుడ్డు షెల్ఫ్ జీవితాన్ని 30 రోజులకు పొడిగిస్తుందని, 42 డిగ్రీల సెంటిగ్రేట్, 75 శాతం తేమ వద్ద కూడా నిల్వ ఉంటుందని చెప్పారు. పెక్టిన్, కేఫీర్, జీన్ వంటి సహజ బయో-పాలిమర్‌లతో తయారు చేయబడిన ఎగ్ సెలెంట్, ఎగ్ స్టెండర్ స్ప్రిట్ సెకండ్ డిప్ తర్వాత కనిపించని, ఆహార గ్రేడ్ షీల్డ్‌ను జోడిస్తుందన్నారు. ఇది 3 నుంచి 6 నిమిషాల్లో ఆరిపోతుంది. ఇది గుడ్లను తాజాగా ఉంచుతుందన్నారు. ఆహార వ్యర్థాలను తగ్గిస్తుందని రైతులకు కొత్త అవకాశాలను తెరుస్తుందని తెలిపారు.

# రాష్ట్రంలోని 13 కొత్త జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 13 నూతన జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలలో ఛైర్ పర్సన్లు, మెంబర్లు, జువైనల్ జస్టిస్ బోర్డులలో (బాలల న్యాయ మండలులలో) సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి అర్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతో పాటు 9 ఏప్రిల్ 2025 లోపు విజయవాడలోని ఈ శాఖ డైరక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానం, ఇతర వివరాలకు http://wdcw.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్టుల ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరింపబడవన్నారు.

# 13 కొత్త జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 13 నూతన జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలలో ఛైర్ పర్సన్లు, మెంబర్లు, జువైనల్ జస్టిస్ బోర్డులలో (బాలల న్యాయ మండలులలో) సోషల్ వర్కర్ మెంబర్లుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి అర్హత ధృవీకరణ పత్రాల నకళ్ళతో పాటు 9 ఏప్రిల్ 2025 లోపు విజయవాడలోని ఈ శాఖ డైరక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. విద్యార్హతలు, అనుభవము, ఎంపిక విధానం, ఇతర వివరాలకు http://wdcw.ap.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్టుల ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరింపబడవన్నారు.

# బ్యాంకు లావాదేవీలను కంప్యూటరీకరిస్తాం

## పిఎసిఎస్ పర్సనల్ ఇంచార్జ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాము



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్యాంకు లావాదేవీలన్నీ ఆన్లైన్లో నిర్వహిస్తామని కానూరు పిఎసిఎస్ పర్సనల్ ఇంచార్జి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెచ్చేట్టి రాము అన్నారు. వీరి అధ్యక్షతన సర్వజన మహాజన సభ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ సహాయ సహకారాలు బ్యాంకుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా గోపు సత్యనారాయణ విచ్చేసారు.మహాజన సభ సమావేశంలో భాగంగా సొసైటీ జమా ఖర్చులు, లోన్స్, అవుట్ స్టాండింగ్ లు వాయిదా మీరిన బకాయిల వివరాలు, సంఘ సభ్యులకు వివరించారు. ముఖ్యంగా సంఘ కంప్యూటరైజేషన్ గురించి వివరించారు. 2025-2026 సంవత్సరం నుండి లావాదేవీలన్నీ ఆన్లైన్‌లో జరుపుతామని తెలిపారు. సంఘ సభ్యులందరికీ కంప్యూటర్ ప్రింట్ రసీదులు అందిస్తామని తెలియజేశారు. సంఘం మాజీ అధ్యక్షులు శ్రీకాకుళపు నాగేశ్వరరావు,జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, జొన్నల నాగమలేశ్వరరావు, గణపాబత్తుల కనకయ్య, పిఎసిఎస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



### ఇంటి పన్నులు, కులాయి బిల్లులు
## సకాలంలో కట్టి సహకరించండి

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామపంచాయతీ ప్రజలకు ఇంటి పన్నులు కులాయి బిల్లులు సకాలంలో ప్రతి సహకరించాలి ఇప్పటివరకు 95% పెట్టి ఉన్నారు 5 పర్సెంట్ కట్టవలసినదిగా ప్రజలకు తెలియపరుస్తున్నా కోడూరు పంచాయితీ కార్యదర్శి బి.శేషగిరిరావు తెలియజేయుచున్నారు మిగిలిన గ్రామపంచాయతీ ప్రజలు సకాలంలో ఇంటి పన్ను కులాయి పన్ను తప్పకుండా పెట్టి సహకరించి రసీదులు తీసుకోవలసినదిగా కోరుచున్నా ము. ఇట్లు గ్రామపంచాయతీ కార్యాలయం కార్యదర్శి బి శేషగిరిరావు తెలియజేయుచున్నారు.

## సాగర్ కాలువ నీటి విడుదల పరిశీలన



**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్ :** జోన్ 2 లో డి వి ఆర్ బ్రాంచ్ కెనాల్ 22 వ కిలో మిటర్ వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటి విడుదలను పరిశీలించిన నాగార్జున సాగర్ లాల్ బహదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డి సి చైర్మన్లు రాటకొండ చంద్రశేఖర్, ఏలూరి గోపాల్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఈ కిషోర్ జగ్గయ్యపేట,నందిగామ డి ఈ లు రాంబాబు, సుబ్బారావు, నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ వస్తున్న కొద్దిపాటి జలాలను రైతుసో దరులు సక్రమంగా వంతుల వారి ఉపయోగించు కోవాలని, ఇంతవరకు నీరు అందని రైతుల భూములకు నీరు అందించడానికి అధికారులు. చర్యలు చేపట్టాలని, అనధికారికంగా సాగర్ కాలువలో వేసిన తూములు గుర్తించి, అక్రమ తూ ములు తొలగించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. డి వి ఆర్ బ్రాంచి కెనాల్ 22 వ కిలో మిటర్ దిగువ రైతుల కష్టాలు తీరడానికి వేదాద్రి – కంచల ఎత్తి పోతల పథకం మరమ్మత్తు లు చేపట్టడం ఒక్కటే ఏకైక మార్గమని, అందుకు జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య, నందిగామ శాసన సభ్యులు,ప్ర భుత్వ విప్ తంగిరాల సౌమ్య చేస్తున్న కృషి ఫలించి త్వరలో ఆ స్కీమ్ మరమ్మత్తులకు నిధులు మంజూరు అవుతాయని అన్నారు.

## ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వారి ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేత




**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్ :** పట్టణం లో గల ఎ.పీ. ఎన్జీఓ. హోమ్ లో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో మొత్తం 36 మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 21 మందిని షార్ట్ లిస్టు చేసినట్లు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం. రమేష్ బాబు తెలిపారు. యువత ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీలు సర్టిఫికెట్లు కాకుండా విభిన్న నైపుణ్యాలను ప్రదర్శిస్తేనే ఉద్యోగాలు పొందగలుగుతారని ఆయన తెలిపారు. షార్ట్ లిస్టు చేసిన వారికి సదరు కంపెనీ నుండి అధికారిక ఉత్తర్వులు జారీ చేయబడతాయి. ఉద్యోగాలు పొందిన మహిళ అభ్యర్థినులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఎంపిక కాబడినవారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఎస్. శ్రీనివాసరావు, నందిగామ కో – ఆర్డినేటర్ చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బోరు మరమ్మత్తు పనులను చైర్మన్ పరిశీలన



**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్:** పట్టణం లోని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో 4 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి బోరు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య, అన్నవరపు వెంకటేశ్వరరావు పబ్బతి గుప్తా, ఆంజనేయులు, మురళీకృష్ణ, రంగారావు సచివాలయ సిబ్బంది అమర్, తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా మహా దివ్యా అన్నసంతర్పణ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రముఖ సహచరులు హుజూర్ హజరత్ అబూ బకర్ సిద్దిఖ్ వారి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ ఈ మహా దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి సంపూర్ణ ఆశీస్సులతో ఆస్థాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపనిలో సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ సోహార్వర్ది అతా నిజాం బాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం జంపని దర్బార్లో ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రముఖ సహచరులు అబూ బకర్ అల్–సిద్దిక్ వారి నాయకత్వం, వ్యక్తిగత ప్రవర్తన రెండింటికీ ప్రాథమిక సూత్రాలు గా న్యాయం, సత్యసంధత, కరుణ, దాతృత్వాన్ని తెలిపారు. సత్యం పట్ల నిజాయితీగా గౌరవం చూపడం విశ్వాసపాత్రం, సత్యాన్ని విస్మరించడం ద్రోహం అని అబూ బకర్ సిద్దిఖ్ వారు సూచించార న్నారు. జ్ఞానం లేకుండా, చర్య వ్యర్థం, చర్య లేని జ్ఞానం. స్వర్గాన్ని కోరుకునేవాడు ప్రజలతో దయతో వ్యవహరించడం నేర్చుకోవాలనిఒక వ్యక్తి ఎదుర్కొనే అన్ని సమస్యలకు అతని వాక్కులే పునాది అన్నారు. ఆరాధన, ప్రార్థన ఒక వృత్తి, దాని వ్యాపార ప్రాంగణమే సృష్టి, దైవం పట్ల భయభక్తులే దాని సంపద, దాని లాభాలే స్వర్గం అన్నారు. ఈ లోక ప్రేమ చీకటి అని,, దైవం పట్ల భయమే దాని దీపమని పాపం చీకటి అని,, దాని దీపం పశ్చాత్తాపమని అబూ బకర్ సిద్దిఖ్ వారు బోధించేవారు అన్నారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ – మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నామని రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన దైవ కృపతో, సూఫీ మహనీయులు ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు (పీర్ ఓ ముర్షిద్ ) హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు అతా నిజాం బాబా తెలిపారు.

# బీఎస్పీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా యరగొర్ల ఉదయ్ కిరణ్



**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం నందిగామలోని యాదవ బజార్లో ఉన్న పార్టీ కార్యాలయంలోజిల్లా ఇంచార్జి దొండపాటి శామ్యూల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ముందుగా బహుజన్ సమాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గా నందిగామ కు చెందిన యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పంపిన నియామక పత్రాన్నిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శులు కొదమల ప్రభుదాసు, గంగవరపు దేవాలతో కలిసి యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ కు అందచేశారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మహాత్మా జ్యోతిబా పూలే జన్మదిన సందర్భంగా ఏప్రిల్ 11వ, తేది ఎన్టీఆర్ జిల్లాలో ఈ ధర్నాను విజయవాడ కలెక్టరేట్ వద్ద నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాను, పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించి విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పుష్పరాజు పిలుపునిచ్చారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శులు కొదమల ప్రభుదాస్, గంగవరపు దేవాలు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని శక్తివంతంగా నిర్మాణం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, త్వరలో సభ్యత్వాలు కూడా పూర్తిచేయాలనీ కార్యవర్గ సభ్యులను కోరారు. జిల్లా అధ్యక్షులు యరగొర్ల ఉదయ్ కిరణ్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తానని, పార్టీని జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి దొండపాటి శామ్యూల్ కుమార్,దాసరి కృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు పి. డేనియల్,నందిగామ నియోజకవర్గం నాయకులు దున్న కోటేశ్వరరావు, శ్రీమేకల దుష్యంత్,మేడి చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని బంధాలలో భార్యాభర్తల బంధం శాశ్వతం
### బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి. ఎస్.కిరణ్ పాల్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, మనం ఆరాధించే మతం తో పాటు అన్ని మతాలను గౌరవించవలసిన బాధ్యత మనందరిపై ఉందని బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ అన్నారు. మానవ జీవితంలో అన్ని బంధాల కంటే భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైన దానిని కాపాడుకోవడానికి ఎంతో స్వచ్ఛత అవసరమని కిరణ్ పాల్ అన్నారు. మచిలీపట్నం జలాల్ పేట కరుణామయ మినిస్ట్రీస్ పదవ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి కిరణ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేటి సమాజంలో మానవ విలువలు తగ్గిపోతున్నాయని ప్రేమలు ఆప్యాయతలు బంధాలు అనురాగాలు సన్నగిల్లుతున్నాయని ఇది సమాజానికి మంచి సంకేతం కాదన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర హృదయంతో తోటి వారిని ప్రేమించాలని పేదవారిని ఆదుకోవాలని అన్నారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ ల సారాంశం ఒక్కటేనని కిరణ్ పాల్ అన్నారు. బైబిల్ లోని పలు అంశాలను ఆయన ఆహుతులకు చదివి వినిపించారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ వివాహం యొక్క పవిత్రతను చక్కగా వివరించారు. సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ వివాహం అన్నిటికంటే ఘనమైనదని అన్నారు. మారుతున్న పరిస్థితులలో ఎక్కువ కుటుంబాలలో మనస్పర్ధలు రావడం వల్ల ఆయా దంపతుల విడాకులకు దారి తీయడం బాధాకరమని అన్నారు. పవిత్ర రంజాన్,ఉగాది, శ్రీరామనవమి రోజులలో కరుణామయ మినిస్ట్రీస్ పదో వార్షికోత్సవం జరగడం సర్వ మతాల సౌభ్రాతృత్వానికి నిదర్శనమన్నారు. కరుణామయ మినిస్ట్రీస్ గత పది సంవత్సరాల్లో అనేకమంది పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ మంచి స్వచ్ఛంద సంస్థగా ఎదిగిందని బాలాజీ అన్నారు. పదో వార్షికోత్సవం కేక్ ని కరుణమయ మినిస్ట్రీస్ నిర్వాహకులు దైవజనులు మువ్వల పాల్,కిరణ్ పాల్, బెరాకా అధినేతకిరణ్ పాల్,లంకిశెట్టి బాలాజీ,ఫాదర్ డేనియల్, తెనాలి వాస్తవ్యులు విజయ్ కుమార్ తో కలిసి కేక్ కట్ చేసారు. భక్తులకు అన్న సమారాధన ఏర్పాట్లు చేశారు.



## నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన బడే గౌతమ్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో గెలుపొందినప అధ్యక్ష ఉపాధ్యక్షులకు యువనేత బడే గౌతమ్ అభినందనలు తెలిపారు. శుక్రవారం ప్రతిష్టాత్మకంగా జరిగిన అవనిగడ్డ బార్ అసోసియేషన్ ( లాయర్స్ ) ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవికి పోటీ జరగగా పోటీలో భారీ ఆదిక్యంతో గెలుపొందిన అధ్యక్షులు సనకా రఘురాం ప్రసాద్ ను ఉపాధ్యక్షులుగా గెలుపొందిన చెన్ను నాగమల్లేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బడే శేషగిరిరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు వర్రే బసవరావు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు సౌజన్యంతో ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్ల అందజేత





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ ఎస్ వి. రాజ శేఖర్ బాబు సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వేసవి కాలం లో ట్రాఫిక్ సిబ్బంది కి నాణ్యమైన మిల్టన్/సెల్లో వాటర్ బాటిల్, ఎలెక్ట్రాల్ సాచేట్స్, నాప్కిన్స్, ఫాస్ట్ ట్రాక్ కళ్ళజోడు, వాటిని క్యారీ చేయడానికి బ్యాగ్ తదితర వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్ విజయవాడ నగర దాతలు డాక్టర్ రమేష్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్, లక్ష్మణ చౌదరి, హరివిల్లు యజమాని సౌజన్యం తో అందజేశారు. ఎస్ వి. రాజ శేఖర్ బాబు సిబ్బంది సంక్షేమంలో భాగంగా వారికి వేసవి కాలంలో విధి నిర్వహణలో వడదెబ్బ తగలకుండా కిట్ బ్యాగ్ అందజేసినందుకు సిబ్బంది దాతలకు, పోలీస్ కమీషనర్ వారికీ ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పోలీసు కమిషనర్ ఎస్ వి. రాజ శేఖర్ బాబు, ఐ.పి.యస్‌తో పాటు ట్రాఫిక్ డి.సి.పి. ఎం. క్రిష్ణ మూర్తి నాయుడు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. ఎ.వి.యల్. ప్రసన్న కుమార్, డి.సి.పి.లు కే.జివి.సరిత, డి.సి.పి.అడ్మిన్, యస్.బి.టి. ఉదయరాణి, డి.సి.పి. ప్రసాద్, ఏ.సి.సి.పి.లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# 'శక్తి ' యాప్ మహిళలను శక్తివంతుల్ని చేస్తుంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 'శక్తి ' యాప్ మహిళల్ని శక్తిమంతుల్ని చేస్తుందని, ఈ యాప్‌ను మహిళలు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర దృష్టితో ఈ యాప్ ను ప్రవేశపెట్టారని, కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి,45వ డివిజన్ ఇంచార్జి పివి ఫణికుమార్ అన్నారు. శుక్రవారం ఆదిత్య డిగ్రీ కాలేజీ లో మహిళా విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.శక్తి యాప్ ను మహిళా సంరక్షణ కార్యదర్శి, వై.మాధవి విద్యార్థినులతో వారి మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు.అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు.యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చూస్తారని ఫణి కుమార్ తెలిపారు. శక్తి యాప్ మహిళలకు శ్రీరామరక్ష అన్నారు. గతంలోని దిశా యాప్ కి దిశా దశలు లేవన్నారు.45వ డివిజన్ సచివాలయ అడ్మిన్, షేక్ అల్లా బక్షు, ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, వి వి ఎల్ నరసింహారావు, శక్తి టీం, ఆదిత్య డిగ్రీ కాలేజి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# హ్యూమానిటీ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమాజములో అన్ని వర్గాల వారికి అవసరమున్న ప్రతి ఒక్కరికి కోరింది తడువుగా సహాయం అందిస్తాం. నూర్జహాన్, హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హ్యూమానిటీ ఫౌండేషన్, కొల్లు ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం లక్ష్మణరావు పురంలో ఏర్పాటు చేశారు. హ్యూమానిటీ ఫౌండేషన్ అధ్యక్షురాలు నూర్జహాన్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ హ్యూమానిటీ ఫౌండేషన్ ఇప్పటివరకు 11సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగినదని, ప్రస్తుతం రంజాన్ తోఫా కార్యక్రమము కొల్లు ఫౌండేషన్‌తో కలసి నిర్వహించడం జరుగుతుంది అన్నారు.భవిషత్ లో విద్యా, వైద్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుతుంది అన్నారు. యువత,మహిళా సాధికారత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రవేశ పరీక్షల, ఉద్యోగ నియామక పరీక్షల శిక్షణతో పాటు ప్రభావం రూపొందించిన అన్ని కార్యక్రమాలు ప్రజలకు చేరే విధముగా ప్రత్యేక సహకారం అందిస్తామన్నారు. హ్యూమానిటీ ఫౌండేషన్, కొల్లు ఫౌండేషన్సం యుక్తంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీచైర్మన్,రేవతి భాను మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడు తూనే, ముస్లిములను పైకి తీసుకొచ్చే బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థలు తీసుకోవాలన్నారు. సమాజానికి సేవ చేసే ప్రతి ఒక్క స్వచ్ఛంధ సేవా సంస్థ తో కలసి కొల్లు ఫౌండేషన్ సేవలు అందిస్తుంది అన్నారు. మైనార్టీలతో తమకి మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉందని, ఎవరైనా వారికి మేలు చేసే వారితో కలసి నడవలసిన అవసరంఉన్నదనిఅన్నారు,ఇలా చేయటం వల్ల మరిన్ని స్వచ్ఛంధ సేవా సంస్థ లు సేవాకార్యక్రమాల్లో పాల్గొంటారు అని చెప్పారు.ముస్లింల అభ్యున్నతి కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ సేవలు వినియోగించుకుని ముస్లిం కుటుంబాలు అభివృద్ధి చెందాలి అన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ముస్లింల కోసం చేపట్టిన సంస్కరణలు. ఉర్దూని రెండో భాషగా ఉంచటం,హజ్ భవన్ లు, వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షించతం,ఉర్దూ యూనివర్సిటీ, రంజాన్ తోఫా, ముస్లిం ఆడ బిడ్డలకు దుల్హన్ పథకం,ఇమామ్, మౌజాన్‌లకు గౌరవ వేతనం ల గురించి ముస్లిం ప్రజలకు అవగాహన కల్పించడంలో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వామ్యం కావాలన్నారు. హ్యూమానిటీ ఫౌండేషన్ విధి విధానములు వివరించే కరపత్రములను ఈ సందర్భముగా ఆవిష్కరించారు.హ్యూమానిటీ ఫౌండేషన్ సభ్యులు,అతిథుల మధ్య ప్లకార్డులు ప్రదర్శన నిర్వహించడం జరిగినది. పేద ముస్లిం కుటుంబాల వారికి హ్యూమానిటీ ఫౌండేషన్ తో కలసి కొల్లు ఫౌండేషన్ సంయుక్తంగా ఉచితంగా రంజాన్ తొఫా పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో కొల్లు ఫౌండేషన్ ప్రతినిధులు గొర్రెపాటి గోపీచంద్,మోక అప్పారావు, తెలుగుదేశం పార్టీ స్థానిక వార్డు ఇన్చార్జి ముంతా రవీంద్ర, జన సేన ఇన్చార్జి కర్రి మహేష్ హ్యూమానిటీ ఫౌండేషన్ చైర్మన్ నూర్జహాన్, గౌరవ అధ్యక్షులు డా.హసింబేగ్,గౌరవ సలహాధారు కాగిత శంకర సాంబశివరావు, కార్యదర్శి అజ్మతున్నిసా, ఉపాధ్యక్షులు అలీ బిలాల్, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్, వర్కింగ్ కమిటీ మెంబెర్ జిలాని, లంకిశెట్టి నీరజ, పద్మజ,వసంత కుమారి, పలువురు ముస్లిం కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

## రోగులకు పౌష్టిక ఆహారం అందజేసిన చైర్మన్ వేపూరి



**నందిగామ, మార్చి 29, మేజర్ న్యూస్:** లింకు హార్ట్ సెంటర్‌లో పి ఎల్ హెచ్ ఐ వి పేషెంట్స్‌కు ప్రతినెల 40 మందికి పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని హాస్పటల్ చైర్మన్ వేపురి నాగేశ్వరావు ప్రారంభించారు. పేషంట్స్ ప్రతినెలా నందిగామ ఏరియా హాస్పిటల్‌లో మందులు తీసుకుంటారు వారు పౌష్టికాహార లోపంతో ఉన్నారని గమనించి వారికి చిల్లకల్లు శ్రేయాస్ వారి సహకారంతో పేషెంట్స్ కు ప్రతినెల 40 మందికి పౌష్టికాహారాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు శ్రేయాస్ ప్రతినిధులు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, డాక్టర్ సీతారామమ్మ, డాక్టర్ సింధూర హాస్పిటల్ సిబ్బంది పాల్గొని 40 మంది పేషంట్స్ కు పౌష్టికాహార ప్యాకెట్స్ ను అందజేశారు.

## కూటమి ప్రభుత్వ సహకారంతో విస్తృత అభివృద్ధి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ సహకారంతో విస్తృత అభివృద్ధి సాధిస్తున్నట్లు మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం మంగళాపురంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గానికి మంజూరైన నిధుల నుంచి మంగళాపురం గ్రామానికి రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. తద్వారా గ్రామంలో నూతనంగా తొమ్మిది సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తమ ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.9.70 లక్షలు కేటాయించగా, తద్వారా రెండు సీసీ రోడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్ర వెంకటేశ్వరరావు, పంచాయతీ ఇంచార్జి ఈఓ పీవీ మాధవేంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు వార్షిక రుణ ప్రణాళికలపై శిక్షణ కార్యక్రమం



పమిడిముక్కల మార్చి 28 మేజర్ న్యూస్ : పమిడిముక్కల మండలంలోని స్వయం సహాయక సంఘ సభ్యులకు వార్షిక ఋణ ప్రణాళిక, జీవనోపాది ప్రణాళిక తయారీ గురించి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలోగల మండల మహిళా సమైక్య (వెలుగు)కార్యాలయంలో 2025...26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామ సంఘ స్థాయిలో పనిచేస్తున్న వి.ఓ.ఏలు (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్), ఎన్యుమరేటర్ లు (సి ఆర్ పి) శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2025..26.. సంవత్సరమునకు సంబంధించి మండలంలో ఉన్న 1325 గ్రూపులు 13250 మంది సంఘ సభ్యులు వారి యొక్క పొదుపు మొత్తము, సామాజిక స్థితి, కుటుంబ అవసరాల వివరాలు, అప్పు వివరాలు, వారి జీవనోపాది కోసం అనగా పాడి పంటల గురించి, ఆవులు, గేదెలు, ప్రకృతి వ్యవసాయం, ఆహార ఉత్పత్తులు తయారీ, మార్కెటింగ్ సౌకర్యాలు, ఆదాయ వనరులు పెంచుకోవడం, ఇంటి అవసరాలు అనగా చదువు, ఆరోగ్యం, పెళ్లి, ఆస్తి కొనుగోలు, ఇల్లు నిర్మించుకోవడం, ఇతర అవసరాల కోసం ఎంత ఋణం కావాలనే అంశాలతో ప్రణాళిక తయారు చేసుకోవాలని ఏపిఎం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంఎస్ లు, సీసీలు, అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు హాజరయ్యారు.

# దివ్యాంగుల సహకార సంఘాలకు ప్రభుత్వ ప్రోత్సాహం




## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట మార్చి 28 మేజర్ న్యూస్ : దివ్యాంగులు సంఘటింతంగా ఉండి వారి ఆర్థిక,సామాజిక అభివృద్ధి కోసం స్వయం సహకార సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం తరపున ప్రోత్సహిస్తామని శాసన సభ్యులు శ్రీ రాం రాజగోపాల్ అన్నారు. శుక్రవారం నాడు స్థానిక మార్కెట్ యార్డ్ లో అలింకో, స్వయం శక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ, అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన దివ్యాంగులకు ఉపకరణములు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో సంఘటితంగా ఉండాలని, సహకార సంఘాలుగా ఏర్పడి వారే ఓ బ్యాంకుగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సహాయం తో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్వయం శక్తి సంస్థ అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు సంఘం తరపున దివ్యాంగుల కోసం స్థలం ఇచ్చి ప్రభుత్వ నిధులతో భవనం నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వయం శక్తి సంఘం చీఫ్ కో ఆర్డినేటర్ కరణం లుగేంద్ర పిళ్ళై మాట్లాడుతూ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి కోసం పొదుపు, ఉపాధి అవసరములకి అవసరమైన రుణ సదుపాయాల కోసం సహకార సమాఖ్యలు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు. స్వయం శక్తి అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న 6000 పెన్షన్ కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే దివ్యాంగులకోసం ఓ ప్రత్యేక సహకార సంఘం ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు కావలని కోరారు. జగ్గయ్యపేట పరిసరాలలో ఉన్న పరిశ్రమల కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటి (సి.ఎస్.ఆర్)నిధుల ద్వారా సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు.అందుకు శాసన సభ్యులు సానుకూలంగా స్పందించారు.

**దివ్యాంగులకు ఉపకరణముల పంపిణీ...** అలెంకో, స్వయం శక్తి సంస్థ అనుసంధానంతో జిల్లా సహాయ సంచాలకులు కామరాజు చొరవ తీసుకొని 127 మంది దివ్యాంగులకు శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ ద్వారా సుమారు 15 లక్షల విలువ కలిగిన ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది. మూడు చక్రాల బండ్లు,బ్యాటరీ తో నడిచే మోటరు సైకిళ్ళు, వీల్ ఛైర్స్,చెవిటి మిషన్లు,.ఇతర ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సుమారు 300 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ భోజనాలను ఏర్పాటు చేసి వారికి తన చేతులు మీదుగా అందజేశారు.మూడు చక్రాల బండ్లు,బ్యాటరీ తో నడిచే మోటరు సైకిళ్ళు, వీల్ ఛైర్స్,చెవిటి మిషన్లు,.ఇతర ఉపకరణాలు విజయవాడ నుంచి జగ్గయ్యపేటకు తీసుకురావడానికి ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా సహాయ సంచాలకులు కామరాజు, స్వయం శక్తి సంఘం అధ్యక్షుడు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి విజయలక్ష్మి, చీఫ్ కో ఆర్డినేటర్ కరణం లుగేంద్ర పిళ్ళై,మైనేని రాధా, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, నాయకులు గింజుపల్లి కృష్ణ, ముండ్లపాటి ప్రభాకర్, గోనుగుంట్ల ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు ఏఎంసి ఛైర్మెన్‌గా పొట్లూరి రవికుమార్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా గుడ్లవల్లేరు తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్లూరి రవి కుమార్ నియమితులు అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 47 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన జాబితాలో గుడ్లవల్లేరు ఏఎంసి ఛైర్మన్ గా తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడైన పొట్లూరి రవి కుమార్‌కు చోటు లభించడంపట్ల గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా పొట్లూరి రవికుమార్ తనకు నామినేటెడ్ ఏఎంసి ఛైర్మన్ పదవినిచ్చిన సిఎం చంద్రబాబుకు, ఎంఎల్ఏ వెనిగండ్ల రాముకు కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, గ్రామ పార్టీ అధ్యక్షుడుగా, పిఏసిఎస్ అధ్యక్షుడిగా, పార్టీకి, నాయకులకు నమ్మినబంటుగా, కార్యకర్తలు నాయకుల మధ్య సమన్వయ కర్తగా, పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, అసెంబ్లీ, ఎంపీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పార్టీ పెద్దలతోకలసి అహరహం శ్రమించిన పొట్లూరి రవికుమార్ ను నామినేటెడ్ పదవి వరించడంపై సామాన్య కార్యకర్తల్లో సైతం హర్షాతిరేకాలు వ్యక్తం కావడం విశేషం. మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి ప్రముఖులు వల్లభనేని వెంకట్రావు, అడుసుమిల్లి రామ్మోహనరావు, జంగం మోహనరావు, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, పోలవరపు వెంకట్రావు, మాజీ సర్పంచులు వల్లభనేని సుబ్బారావు, చాపరాల బాలాజీ, పల్లెం నరసింహారావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, యెనిగళ్ళ నాగేశ్వరరావు, ముఠాల నరేష్, వైసిపి ప్రసాద్, కోలా రాధాకృష్ణ, చాపరాల రాజా, షేక్ నాగూర్, దాసరి మల్లి, తుమ్మపూడి చంద్రశేఖర్, కొసరాజు కిరణ్ చౌదరి, కంచర్ల ప్రకాష్, బొప్పన శివప్రసాద్, వీరమాచనేని శివప్రసాద్, బెల్లంకొండ ఏడుకొండలు, కాగిత నరేంద్ర, అట్లూరి శ్రీరామచంద్రప్రసాద్, పెన్నేరు రమేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ దావులూరి సురేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి దిలీప్, జనసేన నాయకులు తోట చిన్నారి, పేర్ని జగన్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అనాధ కుటుంబలాగా మిర్చి రైతులు






**వత్సవాయి, మార్చి 28, మేజర్ న్యూస్ :** గత మూడు రోజుల క్రితం జగ్గయ్యపేట పట్టణంలో గల తొర్రగుంటపాలెం నుండి తిరుమలగిరి రోడ్డులో ఉన్న తిరుమల కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో నష్టపోయిన మిర్చి రైతులతో కలిసి సమావేశమై మిర్చి రైతులకు నష్టపరిహారం అదే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాం అని, రైతులు ఎవరు అధైర్యపరవద్దు ధైర్యంగా ఉండాలని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ పూర్తిగా శూన్యంగా ఉందని ఆరోపించారు. ఈ అగ్నిప్రమాదంలో వందలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తా రన్నారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యమా..రాష్ట్ర ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. యాజ మాన్యం ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేయకపోవ డంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడా లన్నారు. బాధిత రైతులకు మిర్చికి బస్తాకు ఎంత నష్టపరి హారం ఇస్తారనే అంశాన్ని ప్రభు త్వం వెంటనే తేల్చాలని కోరా రు. బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభు త్వం న్యాయం జరిగే వరకు వారి తరపున వైఎస్సార్ సీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కోల్డ్ స్టోరేజ్ నిల్వ చేసిన మిర్చి బస్తాలలో వత్సవాయి మండలం, భీమవరం గ్రామానికి చెందిన రైతుల మిర్చినే 50శాతం ఉందని బాధిత రైతులు చెబుతు న్నారు. మిర్చికి సరైన మద్దతు ధర లేకపోవడంతో భవిష్యత్తులో ధర ఏమైనా పె రుగుతుందనే ఆశతో నిల్వ చేసుకున్నామని, తీరా అగ్నిప్రమాదం కారణంగా తీవ్రంగా నష్టపోయామంటూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర రావు, జిల్లా కార్యదర్శి రూప్లా నాయక్,మక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సొసైటీ అధ్యక్షులు కనగాల రమేష్, గ్రామ సీనియర్ నాయకుడు రంగా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగులు హుస్సేను గంగిపోగు రమేష్, కారుపాటి ఏసుబాబు, చింతకుంట్ల బ్రహ్మారెడ్డి, అంగడాల హుస్సేన్, కోఆప్షన్ సభ్యులు హుస్సేన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ బాజీ, బాధిత మిర్చి రైతులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా మూడో సారి ఎన్నికైన రాయపూడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ బార్ అసోసియేషన్ కు శుక్రవారం జరిగిన ఎన్నికలలో జనరల్ సెక్రెటరీగా రాయపూడి వేణుగోపాలరావు మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనరల్ సెక్రెటరీగా మూడో ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఇదే బార్ అసోసియేషన్ కు గతంలో మూడుసార్లు ఉపాధ్యక్షులుగా పని చెయ్యటం జరిగిందన్నారు. తన ఎన్నికకు సహకరించిన అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి అవనిగడ్డ బార్ అసోసియేషన్ ఖ్యాతిని ముందుకు తీసుకు వెళ్తానని చెప్పారు. ఎన్నికల అధికారి గా వ్యవహరించిన కొండవీటి ఈశ్వర్ రావు దగ్గర నుండి నియామక పత్రము అందుకున్నారు.

## కోదండ రామాలయంలో సామూహిక కుంకుమ పూజలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడివాక వారి పాలెం గ్రామం లోని శ్రీ కోదండ రామాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణా జిల్లా శాఖఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం కృష్ణా జిల్లా శాఖ కోఆర్డినేటర్ సీవికె ప్రసాద్ చే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారంఉదయం 9గం సుహాసినిలచే సామూహిక కుమార్చనలు చేయగా కావలసిన పూజా సామాగ్రి లక్ష్మీ దేవి రూపు తిరుమల తిరుపతి దేవస్థానం వారే అందజేసారు.ఈ సందర్భంగా సీతారాములవారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు కార్యక్రమాలలో తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డమండల ధర్మచారులు అన్నపరెడ్డి కృష్ణ మోపిదేవి మండల ధర్మచారులు గరికిపాటి వీరాంజనేయులు అధ్వర్యం లో దేవాలయం కమిటీవారు గుడివాక శ్రీనివాసరావు అప్పికట్ల పవన్, గుడివాక శ్రీమన్నారాయణ భక్తులకు కావలసిన ఏర్పాటులుచేసి తీర్థప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమాలలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రంలో సచివాలయ ఉద్యోగులకు అవమానం



**పెదన, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షల నిర్వహణ పరీక్ష కేంద్రమైన బి జి కే జడ్పీ హైస్కూల్‌లో విధులకు హాజరైన సచివాలయ ఉద్యోగులను అవమానపరిచేలా ఆ పాఠశాల అటెండర్ మాట్లాడిందని దీనిపై గ్రామ వార్డు సచివాలయ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ బి జి కే జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి పరీక్షల విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులను అదే పాఠశాల అటెండర్ రత్నకుమారి అక్కడ విధులు నిర్వహించడానికి వచ్చిన సచివాలయ ఉద్యోగులను మీకు టీలు ఇవ్వడమే ఎక్కువ, కూర్చోవడానికి కుర్చీలు కూడా వేయను అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఉద్యోగుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి అన్నారు. ఈ సంఘటనపై పెడన (అర్బన్)- గ్రామ, వార్డు సచివాలయ కమిటీ తీవ్రంగా స్పందించామన్నారు. కమిటీ ప్రతినిధులు పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరరావును కలిసి జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై హెడ్మాస్టర్ స్పందిస్తూ, ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. అయితే, రేపటిలోగా అటెండర్పై చర్యలు తీసుకోకపోతే తమ సంఘం ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తుందని కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పిచ్చుక సతీష్,పెడన (అర్బన్)- జి ఎస్ డబ్ల్యు ఎస్ కమిటీ అధ్యక్షులు,కమిటీ నాయకులు,పురపాలక సంఘ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు





**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఈరోజు అనగా శుక్రవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్పర్సన్ నరెడ్ల శైలజ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ ట్రాన్స్కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ వై కేశవాచార్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆధునిక సమాజంలో అధునాతన టెక్నాలజీని అలవర్చుకుంటేనే భవిష్యత్తులో ఉద్యోగాలలో స్థిరపడవచ్చు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాలేజీ సాధించిన ప్రగతిని, అకాడమిక్ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్ గోపాలకృష్ణ మాట్లాడుతూ పాలిటెక్నిక్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను వివరించారు. కళాశాలలో వార్షికోత్సవ సందర్భంగా సెప్టెంబర్ లో జరగబోయే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు చీఫ్ గెస్ట్, కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి పి ఈ డి కాలేజ్ ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ఐక్యు ఏసి కోఆర్డినేటర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999




ప్రతిభ సివిల్స్ ఆకాడమి ఆధ్వర్యంలో..

# ఎమ్మెల్సీ ఆలపాటికి ఘనంగా సన్మానం





**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ, కానూరు అకాడమి క్యాంపస్ లో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది, నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, ఏపీపీ ఎపీపీఎస్ యుఎంఎ స్టేట్ ప్రెసిడెంట్ కొలసాని తులసి విష్ణు ప్రసాద్, ఎ పి పి ఎస్ ఎ డెమోక్రటిక్ జి మోహన్ రావు, ఎపీపీఎస్ యుఎంఎ కరస్పాండెంట్, ఏపీపీయస్ ఏ మేనేజ్ మెంట్ వారు, ప్రతిభ సివిల్స్ అకాడమీ చైర్మన్ జంపాన సుధాకర్, అకాడమీ ఏ.ఒ. నీలా సురేష్, పిటియల్ పియు స్టేట్ ప్రెసిడెంట్ కె.బాబ్జి, పిటియల్ పియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యన్ యస్ ఆర్ యస్ శ్రీనివాస్, అకాడమీ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.




# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి సితార ఫంక్షన్ హాల్, విద్యాధరపురం, ఫ్రూట్ మార్కెట్ లోని సాయి అమృత ఫ్రూట్స్, తాజ్ అండ్ కో, కే ఆర్ కే ఫ్రూట్స్, మొగల్రాజపురంలో ఉన్న శ్రీ శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కాలేజీలో ఆకస్మిక తనఖీ నిర్వహించారు సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.



